**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



ప్రభాత **ఉదయం**

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 215 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 15 నవంబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# జూబ్లీహిల్స్ హస్తగతం

## భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు

### రెండోస్థానంలో మాగంటి సునీత.. డిపాజిట్ కోల్పోయిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి





హైదరాబాద్, నవంబర్ 14 (ప్రభాత ఉదయం)

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్లకుపైగా మెజార్టీతో ఆయన గెలుపొందారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే ఇది అత్యధిక మెజార్టీ కావడం గమనార్హం. ఇకపోతే ఈ స్థానంలో పోటీచేసిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. ఓట్ల లెక్కింపు మొదలైన దగ్గరి నుంచే నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రౌండ్ రౌండ్‌కూ అది మరింత పెరిగింది. ఏ ఒక్క రౌండ్‌లోనూ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆధిక్యం దక్కించుకోలేకపోయారు. పదిరౌండ్లలోనూ ఆధిక్యం నిలుపుకోవడం విశేషం. ఈ విజయంతో నవీన్ యాదవ్ నయా రికార్డ్ సృష్టించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వ్యక్తిగా ఘనత సాధించారు. జూబ్లీహిల్స్ నియోజవర్గంలో ఇప్పటివరకు అత్యధిక మెజార్టీ పీజేఆర్ కుమారుడు విష్ణు పేరిట(2009లో 21,741) ఉండేది. ఇక, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ 2014లో 9,242, 2018లో 16,004, 2023లో 16,337 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తాజాగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,658 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించి నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తిగా రికార్డ్ క్రియేట్ చేశాడు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికను రాష్ట్రంలో ప్రధాన పార్టీలైనా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్ తరుపున స్థానికుడు నవీన్ యాదవ్ బరిలోకి దిగగా.. బీఆర్ఎస్ గోపినాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించింది. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో చివరకు అధికార కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. కంటోన్మెంట్ మాదిరిగానే జూబ్లీహిల్స్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. ఈ గెలుపు రేవంత్‌రెడ్డి సర్కార్‌కు, కాంగ్రెస్ శ్రేణులకు ఎంతో ఉత్సాహానిచ్చింది. నవీన్ యాదవ్ విజయాన్ని ఈసీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. భారత రాష్ట్ర సమితి, భాజపా అభ్యర్థులకు 2023 ఎన్నికల కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. భాజపాకు డిపాజిట్ గల్లంతైంది. వ్యూహాత్మకంగా వ్యవహరించిన సీఎం రేవంత్ కాంగ్రెస్ విజయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు దగ్గరుండి పర్యవేక్షించారు. మైనార్టీల్లో మరింత పట్టుకోసం పోలింగ్‌కు కొద్దిరోజుల ముందే అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టారు.



# ఈ గెలుపు... బాధ్యత పెంచింది

## అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారు

## కేటీఆర్‌కు అహంకారం... హరీశ్‌రావుకు అసూయ పోలేదు

## అభివృద్ధికి సహకరిస్తేనే కిషన్‌రెడ్డి రాజకీయ పరిస్థితి మెరుగవుతుంది

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 14 (ప్రభాత ఉదయం)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరింత పెంచిందని, రాష్ట్రాభివృద్ధికి మరింత కృషి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రెండేళ్లుగా ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆశీర్వాదం లభించడంతో కాంగ్రెస్‌కు 51% ఓట్లు వచ్చాయన్నారు. డిసెంబరు 8 నాటికి 2047 తెలంగాణ విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేయనున్నట్లు ప్రకటించారు. రానున్న రెండేళ్లు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కలిసి ముందుకు రావాలని ప్రతిపక్షాలకు పిలుపునిచ్చారు.

ఈ నెల 17న జరిగే మంత్రిమండలి సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఒక నిర్ణయానికి వస్తామని ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయంలో కీలకపాత్ర పోషించిన బూత్‌స్థాయి కార్యకర్త నుంచి పీసీసీ అధ్యక్షుడి వరకు, వార్డు సభ్యుడి నుంచి మంత్రుల వరకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్‌కు సహకరించిన ఎంఐఎం నేతలు అసదుద్దీన్, అక్బరుద్దీన్ ఒవైసీలకు, సీపీఎం, సీపీఐతోపాటు ఇతర ప్రజాసంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉప ఎన్నిక ఫలితాల అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. బిహార్ ఫలితాలపై మీ అభిప్రాయమేమిటని విలేకరులు అడగ్గా... జాతీయ స్థాయి రాజకీయాలపై దృష్టి పెట్టలేదన్నారు. ఇప్పటివరకు జూబ్లీహిల్స్ ఎన్నికలో ఉన్నానని వెల్లడించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్తారా అని అడిగినపుడు.. ఆ విషయం స్పీకర్ వద్ద, సుప్రీంకోర్టులో ఉందని వ్యాఖ్యానించారు.

# మా పార్టీ బలహీనంగా ఉంది

## మేము ఉన్నంతలో ప్రయత్నం చేశాం



హైదరాబాద్, నవంబర్ 14 (ప్రభాత ఉదయం)

జూబ్లీహిల్స్ లో మేము ఎప్పుడూ ఒక కార్పొరేటర్ కూడా గెలవలేదు.. స్వాతంత్రం వచ్చినప్పుడు నుంచి ఎప్పుడు గెలవలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తాము ఉన్నంతలో ప్రయత్నం చేశామని.. ఎంఐఎం మద్దతు, డబ్బుతోనే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. ప్రత్యేక పరిస్థితులలో జూబ్లీహిల్స్ ఎన్నికలు జరిగాయని.. తమ పార్టీ అక్కడ బలహీనంగా ఉందన్నారు. ఓటమిని విశ్లేషించుకుంటామని తెలిపారు. ఓల్డ్ సిటీలో కూడా ఏ పార్టీ గెలవదన్నారు. ప్రజా తీర్పును మేము శిరసా వహిస్తాం.. ఎంఐఎం సహకరించడం వల్లే కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. రేవంత్ రెడ్డి ఏం చేశాడని అనుకూలంగా ఆయనకు ఓటేయాలని ప్రశ్నించారు. రెండు పార్టీలు కూడా కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాయి.. కేంద్ర ఎన్నికల సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదన్నారు. దీనిపై తాము ఫిర్యాదు చేస్తామని.. జీహెచ్ఎంసీ ఎన్నికలపై దృష్టిపెట్టామన్నారు. జీహెచ్ఎంసీ మేయర్ పదవి గెలుచుకోవడమే మా లక్ష్యమన్నారు.

# ప్రతిపక్ష పాత్ర బలంగా పోషిస్తాం: కేటీఆర్



హైదరాబాద్, నవంబర్ 14 (ప్రభాత ఉదయం)

'రాజకీయాల్లో గెలుపోటములు సహజం. ముందుకు పోదాం, కార్యకర్తలు సన్నద్ధం కావాలి. మరింత బలంగా పనిచేద్దాం. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే వరకూ శ్రమిద్దాం' అని అన్నారు భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై సుమారు 25వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఈ సందర్భంగా కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు. ఈ ఉప ఎన్నిక పార్టీకి కొత్త ఉత్సాహాన్ని, బలాన్ని ఇచ్చిందని రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ మాత్రమేనని ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు. ఇకపైనా ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. "వ్యక్తిగత సమస్యలు ఉన్నా, పార్టీ నాయకులు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో విజయం కోసం నిర్విరామంగా పనిచేశారు. వారికి పేరు పేరునా ధన్యవాదాలు. ప్రతి బూత్‌లో స్థానిక నాయకత్వం బాగా పనిచేసింది. మాగంటి సునీతకు రాజకీయ అనుభవం లేకపోయినా ఆమె ఎంతో కష్టపడ్డారు. ఒక రకంగా పోరాటమే చేశారు. గత రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ అద్భుతమైన పాత్ర పోషిస్తోంది. ప్రజా సమస్యలు కేంద్రంగా కొట్లాడుతున్నాం. ఈ ఎన్నికల్లో మాకు ఓటు వేసిన ప్రతి ఓటరుకు ధన్యవాదాలు. అటు ప్రజాక్షేత్రం, ఇటు సోషల్‌మీడియాలోనూ మేము పనిచేస్తున్నాం. ఈ ఉప ఎన్నికలో నిజాయతీగా కొట్లాడాం అన్నారు.

# బిహార్‌లో ఎన్డీఏ అఖండ విజయం

## 202 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ కూటమి

### ఘోరంగా పరాజయం పాలైన మహాఘట్‌బంధన్

### ప్రభావం చూపని ప్రశాంత్ కిశోర్ జన్‌సురాజ్ పార్టీ

### కూటమికి అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

పాట్నా, నవంబర్ 14 (ప్రభాత ఉదయం)



బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏన్డీయే స్పష్టమైన ఆధిక్యం కనబర్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను మించి 202 సీట్లలో గెలుపొంది చరిత్ర సృష్టించింది. బిజెపి ఒంటరిగా దాదాపు 99 సీట్లను గెల్చుకోవడం విశేషం. ఓరకంగా చెప్పాలంటే సునామీ సృష్టించింది. భారతీయ జనతా పార్టీ , జనతా దళ్ (యునైటెడ్) తో పాటు, ఎన్డీఏ కూటమిలో కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా (సెక్యులర్), రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా ఉన్నాయి. మొత్తం 122 స్థానాలు మెజారిటీ మార్కుగా ఉన్న బీహార్‌లో.. ఈ కూటమి 200కు పైగా స్థానాలతో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించేందుకు రంగం సిద్ధమైంది. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్‌సురాజ్ పార్టీ అసలు ప్రభావం చూపలేదు. ఎంఐఎం ఐదు సీట్లను గెల్చుకోవడం విశేషం. రాహుల్ గాంధీ ఓట్ చోరీ అస్సలు పనిచేయాలేదు. బీహార్‌లో నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ సంవత్సరం బీహార్‌లో 1951 నుండి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 66.91 శాతం ఓటింగ్ నమోదైంది. బీజేపీ నేతలు కూడా ఊహించని రీతిలో బీహార్ ఫలితాలు వెలువడుతున్నాయి.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో

# కాంగ్రెస్ ఘన విజయం



స్వీట్లు పంచుతున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

### కీలకపాత్ర పోషించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రెడ్డి ల ప్రచార హోరును ప్రశంసించిన మంత్రులు

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14(ప్రభాత ఉదయం): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయంతో సంబరాలు జోరందుకున్నాయి. ఈ సందర్భంగా బోరబండ డివిజన్ ఇంచార్జ్, పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, యూసఫ్‌గూడా డివిజన్ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిలను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి, అలాగే కార్పొరేషన్ చైర్మన్‌లు ప్రత్యేకంగా అభినందించారు.. గత 25 రోజులపాటు అత్యవసర పరిస్థితులు తప్ప పాలకుర్తి నియోజకవర్గానికి రాకుండా, పార్టీ పిలుపు మేరకు ఇద్దరూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పూర్తిస్థాయిలో పనిచేశారని పేర్కొన్నారు. ఒకరు బోరబండ డివిజన్, మరొకరు యూసఫ్‌గూడా డివిజన్లో ప్రజలను నేరుగా సంప్రదిస్తూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం తమదైన శైలిలో ప్రచారాన్ని నిర్వహించారని వారు అన్నారు.. ఎమ్మెల్యే..మిగతా 2లో



# డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

## ఏర్పాట్లు, పాలసీ రూపకల్పనపై రేవంత్ సమీక్ష


హైదరాబాద్, నవంబర్ 14 (ప్రభాత ఉదయం)

డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహించబోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ సమ్మిట్ గురించి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం సమీక్ష నిర్వహించారు. సమా వేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

ధరూర్, నవంబర్14(ప్రభాత ఉదయం)భారత తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం ధరూర్ మండలం ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం రేవతి, విద్యార్థినులతో కలిసి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పౌరులు భావితరాల అభివృద్ధి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఈ సందర్భంగా హెచ్‌ఎం రేవతి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ర్యాలంపాడులో ఘనంగా బాలల దినోత్సవం

ధరూర్, నవంబర్14 (ప్రభాత ఉదయం)బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ధరూర్ మండలం ర్యాలంపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి ధరూర్ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం రాజేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులంటూ విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. సమాజంలోని చెడుకు పిల్లలు దూరంగా ఉండాలని అందుకు తల్లిదండ్రుల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని తెలిపారు. నేటి సమాజంలో విద్యార్థులను చెడు మార్గం వైపు ఉసిగొల్పుతున్న మొబైల్ ఫోన్స్‌కు దూరంగా విద్యార్థులు ఉండాలని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు అంపన్న, తిమ్మప్ప, యువ నాయకులు చిట్టెం పురుషోత్తం రెడ్డి, రంగా రెడ్డి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ రాముడు, రంగన్న గౌడ్, కావలి బుడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఓటర్లు చరిత్రాత్మక తీర్పు

## ధరూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సమీర్ ముజాహిద్



ధరూర్, నవంబర్14(ప్రభాత ఉదయం)ప్రజా పాలన లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ధరూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సమీర్ ముజాహిద్ శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హైదరాబాద్ సుస్థిర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలు మద్దతు తెలిపారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించడం ద్వారా,తమ ప్రాంతంలో మెరుగైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆశించవచ్చని ఆయన పేర్కొన్నారు. నవీన్ యాదవ్ నాయకత్వంలో నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుతుందని, ప్రజల అవసరాలు తీరుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ విజయం కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనమని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.




# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, నవంబర్ 14 (ప్రభాత ఉదయం) ఉపఎన్నికల్లో జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేసి, ఘన విజయం సాధించిన శుభ సందర్భంగా విజయ సారధి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో చేస్తున్న సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగడ్బందీగా అమలు చేయడంతో రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకుపోతుందని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధినీ కోరుకున్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు తెలంగాణ ప్రజానీకానికి చేసిన ద్రోహానికి జూబ్లీహిల్స్ ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం

మొదటి పేజీ తరువాయి...




దృఢసంకల్పం, కృషి, ప్రజలతో నేరుగా మమేకం కావడం నవీన్ యాదవ్ విజయంలో కీలకపాత్ర పోషించగలిగారని మంత్రులు అభినందించారు. ఈ విజయంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం మరింత బలపడిందని వారు పేర్కొన్నారు.. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం నేపథ్యంలో పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా కూడా పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకుని, విజయోత్సవాలను ఘనంగా జరిపారు..



# నవీన్ యాదవ్ గెలుపుతో కూకట్‌పల్లి డివిజన్‌లో అంబరాన్నంటిన సంబరాలు

## రానున్న స్థానిక ఎన్నికలలో విజయం కాంగ్రెస్ పార్టీదే

కూకట్‌పల్లి, నవంబర్ 14 (ప్రభాత ఉదయం) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యదవ్ గెలుపు సంబరాలు శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మందుల శివకుమార్ అధ్వర్యంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాలలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బాణా సంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలును చూసి ప్రజలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించారని అన్నారు. నాడు కంటోన్మెంటు, నేడు జూబ్లీహిల్స్, రేపు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎలక్షన్ లో కూడా కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాచర్ల విష్ణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉదయ్ రావు, ఎస్పీ పరశురాం, శ్రీరాముడు వెంకటేష్, కన్నారావు, సోఫాన్ రావు, మేరాజ్, శంకర్ రావు, శ్రీకాంత్ రెడ్డి, ముత్తయ్య, రాజు, అరుణ్, వెంకట్ యాదవ్ ఎల్లారెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.






# భారతదేశాన్ని మాదకద్రవ్యాల మహమ్మారి నుండి విముక్తి చేయాలి

## అజారుద్దీన్ నాయకత్వంలో వేలాది మంది విద్యార్థుల ప్రమాణం, "నషా ముక్త్" మాదక ద్రవ్యాల విముక్తి ర్యాలీ నిర్వహణ

హైదరాబాద్.నవంబర్14(ప్రభాత ఉదయం) మైనారిటీ సంక్షేమం, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ రాష్ట్ర మంత్రి ముహమ్మద్ అజారుద్దీన్ శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా భారతదేశాన్ని మాదకద్రవ్యాల మహమ్మారి నుండి విముక్తి చేస్తామని వేలాది మంది విద్యార్థులతో ప్రమాణం చేయించారు. వేక్ అప్ హ్యూమానిటీ ఆర్గనైజేషన్ నిర్వహించిన "నషా ముక్త్ అభియాన్" (మాదక ద్రవ్య రహిత ఉద్యమం) ర్యాలీలో ముహమ్మద్ అజారుద్దీన్ సంజీవయ్య పార్కులో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టమ్రీస్ అధ్యక్షులు ఫహీమ్ ఖురేషి, తెలంగాణ మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, ఫస్ట్ ఓవర్సీస్ సిటిజన్ శ్రీ ఇఫ్తికార్ షరీఫ్, నార్కోటిక్స్ డిఎస్పి మిస్టర్ సయ్యద్లు, మాజీ ఎమ్మెల్యే ఎం. రంగారెడ్డి, యూత్ అంబాసిడర్ వేక్ అప్ హ్యూమానిటీ అసదుద్దీన్ అబ్బాస్, కాంగ్రెస్ నాయకులు షేక్ అక్బర్, వీఐపీ ఇంటర్నేషనల్ స్కూల్స్ చైర్మన్ ముజ్తబా ఆమిర్, మరియు లీగల్ అడ్వైజర్ సయ్యద్ వాసె వేదిక పై ఉన్నారు. ఆర్గనైజేషన్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ నూర్ బానీ అతిథులకు స్వాగతం పలికారు మరియు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముహమ్మద్ అజారుద్దీన్ "నషా ముక్త్ అభియాన్"ను ప్రశంసించారు, సమాజాన్ని మాదకద్రవ్యాల వ్యసనం నుండి విముక్తి చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను కొనియాడారు. సమాజాన్ని, ముఖ్యంగా యువతను డ్రగ్స్ మహమ్మారి నుండి రక్షించడం ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని ఆయన అన్నారు. మాదకద్రవ్యాల వ్యసనం ఇళ్లను నాశనం చేస్తుంది, కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తుంది, సమాజాన్ని ధ్వంసం చేస్తుంది. దేశం అభివృద్ధి పరుగులో వెనుకబడిపోతుంది అని ఆయన పేర్కొన్నారు. ముహమ్మద్ అజారుద్దీన్, ఇతర అతిథులు పావురాలను ఎగురవేసి ఈ ప్రచారాన్ని ప్రారంభించారు. వివిధ నినాదాలతో ప్లకార్డులు పట్టుకున్న వివిధ పాఠశాలల విద్యార్థులు కరతాళ ధ్వనుల మధ్య వారి ప్రసంగాన్ని విన్నారు. శ్రీ ఫహీమ్ ఖురేషి మాట్లాడుతూ, యువతలో మాదకద్రవ్యాల వ్యసనం వారి తల్లిదండ్రులకు ఆందోళన కలిగిస్తుందని, ఎందుకంటే పిల్లల కెరీర్ మరియు భవిష్యత్తు చీకటిమయమవుతున్నాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో సమాజంలోని ముఖ్య వ్యక్తులు చురుకుగా పాల్గొనాలని ఆయన అన్నారు. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన నొక్కి చెప్పారు. ఇఫ్తికార్ షరీఫ్ తల్లిదండ్రులకు సలహా ఇచ్చారు, వారు తమ పిల్లల కదలికలు, వారి కార్యకలాపాలు , వారి స్నేహితులపై కఠినమైన నిఘా ఉంచాలని. ఈ "నషా ముక్త్ అభియాన్"ను భారతదేశం నుండి అమెరికా వరకు తీసుకువెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. సయ్యద్ నూర్ మాట్లాడుతూ...పౌరులందరూ కొత్త తరంపై నిఘా ఉంచాలని , వారిలో అవగాహన పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఉద్యమం ఆగస్టులో దేశ రాజధాని ఢిల్లీలో ప్రారంభమైందని, ఇందులో పలువురు పార్లమెంటు సభ్యులు కూడ పాల్గొన్నారని ఆయన తెలిపారు. తారిఖ్ అన్సారీ, అసదుద్దీన్ అబ్బాస్ లు ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, మత పెద్దలు , ప్రముఖులతో పాటు వివిధ పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఉడంగడ్డలో జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సదాలక్ష్మి

# రాజేంద్రనగర్‌లో జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

బుద్వేల్, నవంబరు 14 (ప్రభాత ఉదయం) : భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి ని పురస్కరించుకుని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎ. సదాలక్ష్మి శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ ఉడంగడ్డ బస్తీలో స్థానికులతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానమంత్రిగా జవహర్ లాల్ నెహ్రూ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబం నెహ్రూ కుటుంబం అని కొనియాడారు.



బాలల దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హై స్కూల్ చిన్నారులు

### బాలల దినోత్సవ వేడుకలు


మాజీ ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ జయంతి ని బాలల దినోత్సవం గా నిర్వహించుకోవడం అనవాయితీగా వస్తుంది. అందులో బాగంగా రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హై స్కూల్ కరస్పాండెంట్ జి శరవణ్ కుమార్, కళ్యాణీ ల ఆధ్వర్యంలో పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. చిన్నారులు రంగు రంగుల దుస్తులు వేసుకుని సంబరాలు చేసుకున్నారు. ఉపాధ్యాయినీలు హేమ, పద్మ లతో పాటు పలువురు ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.



మధుమేహ వ్యాధి పరీక్షలు చేస్తున్న వైద్య బృందం

# మానసిక ఒత్తిడితో పెరుగుతున్న మధుమేహం

శేరిలింగంపల్లి,నవంబర్ 14, (ప్రభాత ఉదయం)మారుతున్న జీవన శైలి తోపాటు మానసిక ఒత్తిడి కారణంగా మధుమేహ వ్యాధి గ్రస్తుల సంఖ్య రోజురోజుకి పెరుగుతున్నారని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆందోళన వ్యక్తి చేశారు. ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవం పురస్కరించుకుని చందానగర్ పీజేఆర్ స్టేడియంలో ఉచిత మధుమేహ, రక్తపోటు, పల్స్ పరీక్షలను సిటిజన్ హాస్పిటల్స్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి అధిక పని వత్తిడి కారణంగా మధుమేహ వ్యాధి గ్రస్తుల సంఖ్య పెరిగి పోతున్నాని చెప్పారు. జీవనశైలి పర్యావరణంలో వస్తున్న పెను మార్పుల కారణంగా దాదాపుగా ప్రతి కుటుంబంలో ఒక డయాబెటిక్ పేషంటు ఉన్నరన్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ఈ వ్యాధి బారిన పడేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నారని ఈ వ్యాధి సైలెంట్ కిల్లరని దీని వలన అవయవాలపై ప్రభావం చూపుతూ మనిషి ఆయుష్షును తగ్గిస్తూ ఉందని ఆవేదన వ్యక్తి చేశారు. మధుమేహం వలన ఆర్థిక, ఆరోగ్య, ప్రాణనష్టం జరుగుతూ ఉందని నష్టనివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యూ హెచ్ ఓ) వరల్డ్ డయాబెటిక్ ఫెడరేషన్ సంయుక్తంగా వ్యాధిని అదుపులో ఉంచేందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టడానికి ప్రపంచ వ్యాప్తంగా నవంబర్ 14వ తేదీన ఒక ప్రత్యేక నినాదంతో నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు గంట వ్యాయామం చేయడం వలన మధుమేహన్ని అదుపు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉమా చంద్రశేఖర్, జనార్ధన్, ఎంఎస్ నారాయణ, శ్రీనివాస నాయక్, శంకర్ హాస్పిటల్ ప్రతినిధి జాకీర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 110 మందికిపైగా వైద్య పరీక్షలు నిర్వహించారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీపై నవీన్ యాదవ్ ఘన విజయం

## బాలానగర్‌లో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు

కూకట్ పల్లి, నవంబర్ 14 (ప్రభాత ఉదయం) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యదవ్ గెలుపు సంబరాలు కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ లో కూకట్ పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భరత్ కుమార్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కూకట్ పల్లి నియోజకవర్గ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషెర్మన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంధ్ శేఖర్, డిస్ట్రిక్ట్ ఎస్సీ సెల్ మెంబర్ జిల్లా శివ, మైనారిటీ నాయకుడు అక్రమ్, తిరుపతయ్య యాదవ్, పుట్టపగ రాము, సురేందర్, రాము సాగర్, పీటర్, నాగరాజు యాదవ్, ఇమ్రాన్, శ్రీకాంత్ ముదిరాజ్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బాణా సంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేదలకు ఓ వరం

## లబ్ధిదారులకు చెక్కును అందజేసిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్ పల్లి, నవంబర్ 14 (ప్రభాత ఉదయం) ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఓ వరమని టీ పిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. గత కొన్ని నెలలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ ఫిరోజ్గూడ గ్రామానికి చెందిన ఉడగండ్ల విలియమ్ కూతురు ఉడగండ్ల బ్లెస్సి అనే యువతి అనారోగ్యం గురించి తెలుసుకున్న బండి రమేష్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఒక పూట ఆహారం స్వీకరించే పరిస్థితి లేకున్నా ఆమె ఆరోగ్య ఆర్థిక సహాయం కోసం అత్యవసర నిధుల మంజూరు కోసం ముఖ్యమంత్రి ఆరోగ్య సహాయ నిధి (ఎల్ ఓ సి)క్రింద లక్షా యాభై వేల రూపాయలు (150000.00) మంజూరు చేయించి చెక్కును శుక్రవారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తుందని నిరూపించారు. ఈ కార్యక్రమంలో తూము వేణు ,పుష్ప రెడ్డి, లక్ష్మయ్య ,ప్రకాష్ ముదిరాజ్ , చున్ను పాషా ,మేఘనాథ్ ,మహేష్ ,మధు ,గోపాల్ చౌదరి ,వాసు, ఎజాజ్, రాజు ముదిరాజ్ దితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపుపట్ల హర్షం వ్యక్తం చేసిన ఐఎన్టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కెంద్యాల ప్రశాంత్



హైదరాబాద్, నవంబర్ 14(ప్రభాత ఉదయం) జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సాధించిన గెలుపు, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై చూపుతున్న గట్టి నమ్మకానికి నిదర్శనం అని ఐఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కెంద్యాల ప్రశాంత్ పేర్కొన్నారు.రాష్ట్రంలో అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి నాయకత్వం ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచిందని చెప్పారు. అభివృద్ధి - సంక్షేమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు చూపుతున్న మద్దతుకు ఈ విజయం అద్దం పడుతుందని ఆయన తెలిపారు.ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదానికి కృతజ్ఞతలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల అంచనాలను నెరవేర్చేందుకు మరింత కట్టుబడి పనిచేస్తుందని కెంద్యాల ప్రశాంత్ తెలిపారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ**

**సొంత ప్రాంతానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి**

**విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరి చదువుకున్న విద్యా సంస్థకు ముఖ్య అతిథిగా వెళ్లాలి:జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**ఘనంగా వాస్విక్ ఫౌండేషన్ 6వ వార్షికోత్సవం**

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14 (ప్రభాత ఉదయం) : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఉన్నత స్థాయికి చేరుకొని సొంత ప్రాంతానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం జనగామ జిల్లాలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్లో వాస్విక్ ఫౌండేషన్ 6వ వార్షికోత్సవాన్ని వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జేడి లక్ష్మీనారాయణ, జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజ మహేందర్ నాయక్, వాస్విక్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జేడి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్, జేడీ లక్ష్మీనారాయణ

లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ లు మాట్లాడుతూ వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను, యాజమాన్యాన్ని అభినందించారు. జనగామ జిల్లానే కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ముఖ్యంగా కరోనా సమయంలో అనేక సేవలందించారని, ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వినూత్నమైన సేవా కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు ట్రాఫిక్ బోర్డులను పెడుతూ సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగిస్తూ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ టీవీలకు ఎక్కువగా అలవాటు పడకుండా చక్కగా చదువుకుని మీ ప్రాంతానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు భవిష్యత్లో ఉన్నత స్థాయికి చేరి చదువుకున్న విద్యా సంస్థకు ముఖ్య అతిథిగా వెళ్లాలని ఇదే సమయంలో మీ ఆటోగ్రాఫ్ ఈ సమాజానికి ముఖ్యమవ్వాలన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. డీసీపీ రాజా మహేంద్ర నాయక్ మాట్లాడుతూ వాస్విక్ ఫౌండేషన్ వారు రోడ్డు ప్రమాదాలు జరగకుండా గత ఐదు సంవత్సరాలుగా నిరంతరం బారికేడ్లు అందిస్తున్నారని, అలాగే యువత మాదకద్రవ్యాలకి అలవాటుపడకుండా అవగాహన సదస్సులు నిరంతరం ఏర్పాటుచేస్తూ యువతని చైతన్య పరుస్తున్నారన్నారు. వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి లు ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఫౌండేషన్ చైర్మన్ నరేష్ మాట్లాడుతూ 2019 నవంబర్ 14న స్థాపించి నిరంతరాయంగా సేవలను అందించడంలో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే కాలంలో కూడా ఇంతకు రెట్టింపు శక్తితో సేవా కార్యక్రమాలను విస్తరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థులు, మాజీ కల్నల్ డాక్టర్ బిక్షపతి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్, డాక్టర్ ప్రసాద్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







## ఆధునిక పరిజ్ఞానంలో కుంకుమపువ్వు సాగుతో అధిక ఆదాయాలు

**నాబార్డ్ డీడియం మనోహర్ రెడ్డి**

**కుంకుమపువ్వు సాగుపై నాబార్డ్, ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం**

**ఏరోపోనిక్ పద్ధతిలో కుంకుమపువ్వు సాగు**

కొత్తకోట(మోజర్ల), నవంబర్ 14(ప్రభాత ఉదయం) సంప్రదాయ విధానానికి బదులుగా ఆధునిక పరిజ్ఞానంతో, ప్రత్యామ్నాయ పద్ధతులతో జాగ్రత్తగా చేస్తే కుంకుమపువ్వు సాగు తో లాభాలు ఉన్నాయని నాబార్డ్ మహబూబ్ నగర్ క్లస్టర్ డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ పి.మనోహర్ రెడ్డి అన్నారు. నాబార్డ్ ఆర్థిక సాయంతో వనపర్తి జిల్లాలోని మోజెర్ల ఉద్యాన కళాశాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఏరోపోనిక్ పద్ధతిలో కుంకుమపువ్వు సాగు పై నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న గ్రామీణ యువత, అలాగే ఆసక్తి ఉన్న యువ రైతులు కుంకుమపువ్వు సాగు చేపట్టి లాభాలు పొందవచ్చు అని పిలుపునిచ్చారు. రైతులకు అదనపు ఆదాయం పొందడానికి కుంకుమపువ్వు సాగు ఒక అవకాశంగా ఉందని మనోహర్ రెడ్డి తెలిపారు. కుంకుమపువ్వు ప్రాజెక్టు ప్రధాన పరిశోధకులు ప్రొఫెసర్ పిడిగం సైదయ్య మాట్లాడుతూ...కాశ్మీర్ వాతావరణాన్ని కృత్రిమంగా సృష్టించి, కుంకుమ పువ్వును ఎలా పెంచాలో విద్యార్థులు, రైతులకు వివరించడం జరిగిందని తెలిపారు. ఏరోపోనిక్ పద్ధతిలో కుంకుమపువ్వు దిగుబడి, నాణ్యత పెంచేందుకు మరిన్ని పరిశోధనలు జరుపుతున్నట్టు తెలిపారు. ఆసక్తి ఉన్న అందరికీ ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వడానికి, కుంకుమపువ్వు సాగులో మెలకువలు నేర్పించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. మేలైన పద్ధతులు, ఖర్చు తగ్గించే పద్ధతి తోపాటు తెలంగాణ ప్రాంతంలో సాగు చేసేందుకు అవసరమైన మెలకువలను శిక్షణార్థులకు ప్రొఫెసర్ సైదయ్య తెలిపారు. డాక్టర్ డాక్టర్ షహనాజ్, అసోసియేట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ... కుంకుమపువ్వు సాగులో తీసుకోవలసిన మెలకువలు మరియు పరికరాల పనితీరు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. 50 మంది అభ్యర్థులు శిక్షణకు హాజరయ్యారు . ఈ సందర్భంగా శిక్షణార్థులందరికీ ప్రయోగశాలలో వివిధ ఎక్యుప్మెంట్ల పనితీరు, ఉష్ణోగ్రత, గాలిలో తేమ, కార్బన్ డయాక్సైడ్, కుంకుమపువ్వు గడ్డల వినియోగించడంలో మెలకువలను శిక్షణార్థులకు వివరించారు.

## వంద శాతం గ్రౌండింగ్ కావాలి

**మంజూరు అయిన ప్రతీ ఇల్లు నిర్మాణం కావాలి**

**స్పెషల్ డ్రైవ్ తో పూర్తి చేయండి**

**అధికారులు క్షేత్ర స్థాయి లో దృష్టి పెట్టాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14(ప్రభాత ఉదయం): నిరుపేదలకు కనీస నివాస గృహం ఉండాలన్న సంకల్పం తో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జిల్లా లో వంద శాతం త్వరగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ అంశం మీద స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డీవో లు, హౌసింగ్ పీడీ, ఎంపీడీఓ లు, ఇంజనీరింగ్ అధికారులతో గూగుల్ మీటింగ్ ద్వారా శుక్రవారం కలెక్టర్ రివ్యూ చేసారు.ముందుగా, అన్ని మండలల వారీగా ఇంకా నిర్మాణాలు ప్రారంభించకుండా ఉన్న వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ...మంజూరు అయిన ప్రతీ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కావాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు.అసలు ఇంకా ఎందుకు నిర్మాణం చేపట్టలేదో అధికారులు క్షేత్ర స్థాయి లోకి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్య లు ఏమైన ఉంటే తెలుసుకోవాలన్నారు.ఎస్ఎచ్జి గ్రూప్ ల ద్వారా లబ్ధిదారులకి రుణాలని ఇప్పించి, నిర్మాణాలు ప్రారంభించే విధంగా పేద లబ్ధిదారులకు సహకరించాలన్నారు.మార్కింగ్ చేసినప్పటికీ ఇంకనూ బెస్మెంట్ నిర్మాణం చేయని లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్య లను తెలుసుకొని ఆ నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు.సూర్యాపేట నుండి వస్తున్న ఇసుక ను త్వరగా సరఫరా చేసి లబ్ధిదారులకు అందించే విధంగా మైన్స్ ఏడి ని కలెక్టర్ ఆదేశించారు.రోజు కి కనీసం 50 ట్రిప్ ల ఇసుక రవాణా అయ్యేలా చూడాలన్నారు.ప్రధాన మంత్రి ఆవజ్ యోజన పథకానికి సంబంధించిన లబ్ధిదారుల వెరిఫికేషన్ రేపటి లోగ పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.



## కొమురవెల్లిలో ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14(ప్రభాత ఉదయం): నవ భారత నిర్మాత, తొలి ప్రధాని, భారతరత్న , పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ కొమురవెల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డైరెక్టర్ లింగంపల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కాయితా శ్రీనాథ్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగంపల్లి కనకరాజు, కిసాన్ సెల్ అధ్యక్షుడు బొచ్చు ఎల్లయ్య, మండల సెక్రటరీలు సార్ల లింగం, జంగని రవి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల రాజు, మండల యూత్ సెక్రటరీ లు ఉప్పల వంశీకృష్ణ, యేనిశెట్టి కిరణ్, టౌన్ అధ్యక్షుడు గుండా మహేష్, సోషల్ మీడియా యూత్ కొఆర్డినేటర్ కొయ్యడ ప్రశాంత్, దండు రమేష్, సిపిఐ నాయకులు బాల్ మెహన్, సుధాకర్, తుపాకులు కిషన్, మండల సోషల్ మీడియా కన్వీనర్ చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దర్గాగా ప్రభుత్వ భూమి కబ్జా

**పదిశాతం స్థలాన్ని కబ్జా చేసిన ఘనుడు**





గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 14(ప్రభాత ఉదయం) గద్వాల మండలం గోనుపాడు శివారులో గల ఓ వెంచర్ లో సామాజిక అవసరాల నిమిత్తం గ్రామ పంచాయతీకి కేటాయించిన పది శాతం భూమిని కొందరు దర్గాగ కబ్జా చేశారు. గద్వాల గద్వాలకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు గోనుపాడు గ్రామ శివారులో గల సర్వేనంబర్ 53/క/1, 53/క/2 లో గల వ్యవసాయ భూమిలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంచర్ చేశారు. వెంచర్లో పది శాతం క్రింద చూపించిన భూమిని గ్రామ పంచాయతీకి అప్పగించారు పదిశాతం స్థలం ఖాళీగానే ఉందని ఆ వెంచర్లో ప్లాట్ తీసుకున్న ఓ వ్యక్తి పదిశాతం స్థలంలో దర్గాగా గుడిసె వేసుకుని జీవనం(ఏదో వ్యాపారం పెట్టుకున్నట్టున్నాడు)కొనసాగిస్తున్నాడు. ఇది పదిశాతం స్థలం కదా ఇందులో గుడిసె వేయకూడదు కదా అంటే ఓ మాజీ ప్రజాప్రతినిధి వేసుకోమన్నాడని చెప్పడంతో గుడిసె వేసుకోవడం జరిగిందని కబ్జాదారుడు బహిరంగానే చెబుతున్నాడు. ఇదే వెంచర్ లో మద్యం సేవిస్తారు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పలుమార్లు 100 కి ఫిర్యాదు చేస్తే పట్టించుకోరు, అధికారులకు చెబితే పట్టించుకోరు కానీ నేను గుడిసె వేస్తే వచ్చి అడుగుతున్నారబ్బా అంటూ వెటకారంగా మాట్లాడటం విశేషం. దీనిపై మాజీ ప్రజాప్రతినిధిని వివరణ కోరగా గద్వాల మండలం గోనుపాడు శివారులో ప్రభుత్వ నిబంధనల మేరకు వెంచర్ ఏర్పాటు చేసి, పదిశాతం ప్రభుత్వ భూమిని గ్రామ పంచాయతీకి అప్పగించడం జరిగిందన్నారు. పది శాతం స్థలంలో గుడిసె వేసుకోమని ఎవరికి చెప్పలేదన్నారు. పదిశాతం భూమి కబ్జాను గోనుపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి చాంద్ సలేహా దృష్టికి తీసుకెళ్లగా గ్రామ పంచాయతీకి కేటాయించిన పది శాతం భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని, గుడిసె వేసిన వారికి నోటీసులు అందజేసి, తొలగిస్తామన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని 8వ తరగతి విద్యార్థి మృతి

**ట్రాక్టర్ యజమాని, డ్రైవర్ పై కేసు నమోదు**



జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14 (ప్రభాత ఉదయం) : ట్రాక్టర్ ఢీకొని విద్యార్థి మృతి చెందిన సంఘటన శుక్రవారం జనగామ జిల్లాలో విషాదం నింపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు జనగామ జిల్లాలోని దేవరుప్పుల మండలం రంభోజిగూడెం గ్రామానికి చెందిన నక్కిరెడ్డి కృష్ణా రెడ్డి కుమార్తె నక్కిరెడ్డి పూజ (13) చిన్నమడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది. రోజు మాదిరిగానే పాఠశాలకు తన సైకిల్ పై చిన్నమడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళుతున్న క్రమంలో చిన్నమడూరు గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్ వెనుక నుంచి సైకిల్ ను ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విద్యార్థినిని జనగామలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిసింది. ప్రస్తుతం మృత దేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించిన్నట్లు, చిన్నమడూరు గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని మైదం జోగేశ్వర్, ఇదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ గుర్రం కుమార్ లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



## జిల్లా విద్యార్థి రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటడం గర్వకారణం

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 14(ప్రభాత ఉదయం)రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీల్లో జిల్లాకు చెందిన విద్యార్థి కేశవర్ధన్ ప్రథమ బహుమతి సాధించడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. టీ-శాట్, తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలలో మల్దకల్ మండలం అమరవాయి గ్రామ జెడ్పిహెచ్ఎస్ పదవ తరగతి విద్యార్థి కేశవర్ధన్ ప్రథమ బహుమతి సాధించటం జరిగింది. ఈ ఉపన్యాస పోటీల్లో 33 జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొనగా, టీ-శాట్ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో కేశవర్ధన్ అద్భుతమైన వాగ్ధాటితో, అనర్గళంగా ప్రసంగించి జోగులాంబ గద్వాల జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో వినిపించేలా చేశారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శుక్రవారం తన ఛాంబర్ లో విద్యార్థిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్, గైడ్ ఉపాధ్యాయురాలు అనిత, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత





కేటిదొడ్డి, నవంబర్14 (ప్రభాత ఉదయం) ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను కేటిదొడ్డి పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పిశ్రీనివాసులు చెప్పారు. కర్ణాటక రాష్ట్రం గాజులపాడు గ్రామం నుంచి అక్రమంగా ఇసుకను కేటిదొడ్డి మండలం పాతపాలెం గ్రామానికి తరలిస్తున్న క్రమంలో శుక్రవారం పోలీసులు పట్టుకుని విచారించగా ఇసుక తరలింపునకు అనుమతులు లేకపోవడంతో ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ ఓనర్ సత్యప్ప, డ్రైవర్ నాగార్జున లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.





## అక్షర కాన్సెప్ట్ స్కూల్‌లో బాలల దినోత్సవం

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 14(ప్రభాత ఉదయం)బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం గద్వాలలోని అక్షర కాన్సెప్ట్ స్కూల్ లో బాలహక్కులు, బాలల రక్షణ చట్టాలు పోక్సో యాక్ట్, చైల్డ్ లేబర్ ప్రొహిబిషన్ యాక్ట్ వంటి అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ హాజరై బాలలతో సంభాషించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏడాది నవంబర్ 14ను బాలల దినోత్సవంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే అన్నారు. పిల్లలపై ఆయనకున్న అపారమైన ప్రేమను స్మరించుకుంటూ, ఈ రోజు పిల్లల ప్రతిభ, సృజనాత్మకత, సమాజ నిర్మాణంలో వారి పాత్రను ప్రత్యేకంగా గుర్తుచేసుకునే రోజు అని, బాలలు దేశ భవిష్యత్తు, వారికి సరైన విద్య, హక్కుల అవగాహన మరియు చట్ట పరిరక్షణ ఎంతో అవసరం అని చెప్పారు..పిల్లలలో చట్ట అవగాహన పెంపొందించడం ద్వారా సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ బి. శ్రీనివాసులు, డి. లక్ష్మణ స్వామి, స్కూల్ కరస్పాండెంట్ పత్తి శ్రీధర్, ప్రిన్సిపల్ రత్నం, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా 2వ మహాసభ

**హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి**

**నవంబర్ 27న జనగామలో జరిగే హమాలీ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి**

**ఆల్ హమాలీ యూనియన్ జిల్లా మహాసభలో రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు డిమాండ్**

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14(ప్రభాత ఉదయం): కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా హమాలీ కార్మికుల సంక్షేమానికి వెంటనే బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిఐటియు భవనంలో ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా 2వ మహాసభ జరిగింది. మహాసభ ప్రారంభం సందర్భంగా సీఐటీయూ జేండాను సీనియర్ నాయకులు అపరాధపు రాజు ఆవిష్కరించారు. మహాసభకు చిట్యాల సోమన్న, బైరగోని బాల్ రాజు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. మహాసభలో అమరులకు నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన వంగూరు రాములు





ప్రసంగిస్తూ అన్ని రకాల సరుకుల ఎగుమతి దిగుమతిలో కీలక పాత్ర పోషించే హమాలీ కార్మికుల శ్రమను పాలకులే దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కేంద్రం ఈ శ్రమ్ కార్డులు ఇచ్చి విధి విధానాలపై అవగాహన కల్పించచక పోవడం వలన ప్రయోజనం లేకుండా పోతుందని విమర్శించారు. హమాలీ కార్మికుల సమస్యల సాధనకై కార్మికులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు జిల్లాలోని రఘునాథపల్లి ఐకెపి కొనుగోలు కేంద్రంలో పనిచేస్తూ గుండెపోటుతో మరణించిన హమాలి కార్మికుడు మామిడాల ఆగులు కుటుంబానికి రాష్ట్రప్రభుత్వం 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారునవంబర్ 27న జనగామ పట్టణంలో జరిగే ఆల్ హమాలి ఫెడరేషన్ రాష్ట్ర మహాసభ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు రాష్ట్ర నలుమూలల నుండి 500 మంది హమాలి కార్మిక నేతలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు ఈ మహాసభల జయప్రదానికి జిల్లాలోని హమాలి కార్మిక సోదరులు శ్రేయోభిలాషులు సహకరించాలని కోరారు. ఈ మహాసభలో మూడు సంవత్సరాల ఉద్యమ పోరాటాల నిర్మాణానికి సంబంధించిన రిపోర్టును హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు ప్రవేశపెట్టారు.ఈ మహాసభలో సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు హమాలి యూనియన్ జిల్లా నేతలు, అన్నెబోయిన రాజు, పొదల నాగరాజు, కోడెపాక యాకయ్య, బోరెల్లి సోమయ్య, మద్దూరు యాదగిరి, కొంగరి నరసయ్య, పెంటయ్య, కుల్ల రామచందర్, పెండ్లి భాస్కర్ వివిధ మండలాల నుండి పెద్ద సంఖ్యలో హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# రైల్వే గేటు వద్ద రోడ్డుకు అడ్డుగా కట్టిన గోడను తొలగించి రాకపోకలకు అనుమతించాలి







శివరాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న బీ ఆర్ ఎస్ నాయకులు

మాట్లాడుతున్న ఎస్ వెంకటేశ్

బుద్వేల్, నవంబరు 14 (ప్రభాత ఉదయం) : ఆరాంఘర్ చౌరస్తా నుంచి దుర్గానగర్ వెళ్లే రహదారి మరమ్మత్తుల కారణంగా మూసివేయడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మైలార్ దేవుపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్ అన్నారు. శుక్రవారం శివరాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎస్ వెంకటేశ్, అక్కెం రాఘవేందర్ యాదవ్, నోముల రాము యాదవ్ లు మాట్లాడుతూ, ఆరాంఘర్ పక్కనే ఉన్న సాయిబాబానగర్ బస్తీకి రావాలంటే మామూలు సమయాలలో రెండు నుంచి ఐదు నిమిషాలు పడుతుందని, రోడ్డు మూసివేయడుతో అరు కిలోమీటర్లు చుట్టు తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆరాంఘర్ నుంచి వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం మీదుగా పాత కర్నూల్ రోడ్డు, రైల్వే అండర్ పాస్, శ్రీరాంనగర్, కాటేదాన్ నుంచి తిరిగి రావాల్సి వస్తుందన్నారు. అలా కాకుండ గతంలో శివరాంపల్లి నుంచి మోహన్ రెడ్డి నగర్ బస్తీ మీదుగా శివరాంపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఉన్న రోడ్డు ను ప్రయాణికులకు, వాహనదారులకు అందుబాటులోకి తీసుకుని వస్తే ఎంతో బాగుంటుందన్నారు. 50 సం వత్సరాలుగా ఉన్న ఈ రోడ్డును రైల్వే అధికారులు మూసి వేశారని, అక్కడ కట్టిన గోడను తొలగిం చి రోడ్డును యదావిదిగా ఉంచితే బాగుంటుందన్నారు. లేని పక్షంలో అక్కడ రోడ్డు ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలన్నారు. ఈ రోడ్డు ప్రజలకు అందుబాటులో ఉంటే ఆరాంఘర్ నుంచి దుర్గానగర్ వెళ్లే దారికి ఇది ప్రత్యామ్నాయ రోడుగా ఉంటుందన్నారు. చేవెళ్ల ఎంపీ, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే, మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్లు శివరాంపల్లి నుంచి మోహన్ రెడ్డి నగర్ మీదుగా గతంలో ఉన్న రోడ్డును శివరాంపల్లి రైల్వే స్టేషన్ నుంచి యదావిదిగా ఉండేలా చూడాలన్నారు.

## నేడు హిమాయత్ సాగర్, కాటేదాన్, మైలార్దేవ్పల్లి, కిస్మత్పూర్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్/బండ్లగూడ, నవంబర్ 14 (ప్రభాత ఉదయం) హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ ఇంచార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్ రమేష్ తెలిపారు. సెక్షన్ పరిధిలో గంధం గూడ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల కాళీ మందిర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సింధులోయ, సంజీవ్ గాంధీ నగర్, భవాని కాలనీ, బైరాగి గూడ, శివ సాయి నగర్, సుబ్రహ్మణ్య కాలనీ, రంగారెడ్డి కాలనీ, దత్తాత్రేయ కాలనీ, వాల్మీకి నగర్, గంధంగూడ గృహాలు, గంధంగూడ సబ్ స్టేషన్ పరిధిలోని సన్ సిటీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన హిమగిరి నగర్, గంధంగూడ, వెస్ట్ అండ్ కాలనీ, శాంతినగర్, లక్ష్మీ నగర్, హైదర్ షాకోట్ గ్రామం లలో మధ్యాహ్నం 12 గంటల నుండి ఒంటిగంట వరకు వాంటేజ్ విద్యుత్ స్పీకర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడు గంటల వరకు వాంటేజ్ కాంప్లెక్స్, పరిసర ప్రాంతాలు, సన్ సిటీ ప్రధాన రహదారి, పిఎన్టి కాలనీ, ఏ బి సి డి ప్రాంతాలు, స్పెషల్ బ్లాక్ లు, కీర్తి రిచ్మండ్ విల్లా, గంధంగూడ సబ్ స్టేషన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ, డైమండ్ వ్యాలీ, ప్రస్తావనగర్, తిరుమల గార్డెన్, రాధా రియాప్స్ ఫేస్ టు, పావని హార్మోని విల్లా, సాయి శక్తి అపార్ట్మెంట్స్ ప్రాంతాలలో సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**కాటేదాన్ సెక్షన్ లో**

మైలార్ దేవుపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల దుర్గా నగర్ లీడర్ పరిధిలోని దుర్గా నగర్ దుర్గా హిల్స్ కాలనీ అయ్యప్ప



స్వామి ఆలయం కళ్ళు కాంపౌండ్ శాంతినగర్ గణేష్ నగర్ ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సరఫరా లో అంత ఏముంటుందని కాటేదాన్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు.

**మైలార్ దేవుపల్లి లో**

మైలార్ దేవుపల్లి విద్యుత్ ఫీడర్ శనివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వినాయక నగర్, సుభాన్ కాలనీ, మిలాన్ నగర్, ఆశమాబాద్, దస్తగిరి నగర్, ఎండి పల్లి గ్రామం, ప్రగతి కాలనీ, బృందావన్ కాలనీ, దుర్గా కన్వెన్షన్ ఎదురుగా, అబ్దుల్లా కాలనీ, పటేల్ నగర్, హరిజన్ బస్తి, రహమత్ కాలనీ, వాదేహి ఫర్హాన్, సుభాన్ హిల్స్, క్రిస్టల్ టౌన్, జహంగీరబాద్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు

**కిస్మత్పూర్ లో...**

కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం వివిధ మరమత్రా నిమిత్తం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు. డిఫెన్స్ కాలనీ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆర్ వి నిర్మాణ్ ట్రంప్ విల్లా, సాయిబాబా కాలనీ డిఫెన్స్ కాలనీ, రామ్ కి విల్లా, ఖాదర్ ఎన్నారై, మధ్యాహ్నం ఒంటి గంటల నుండి మూడు గంటల వరకు కిస్మత్ పూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఎల్వి ప్రసాద్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన కే టి టి కాలనీ, శ్రీ బాలాజీ ఎంక్లేవ్, రాజా క్షేత్ర, గిరిదారి విస్టా, దర్గా కలిసిస్తాన్, సమ్మేళన్ ప్రసాద్, 800 గజాలు, 60 గజాలు, మధ్యాహ్నం రెండున్నర నుండి మూడున్నర గంటల వరకు బండ్లగూడ విద్యుత్ పీటర్ పరిధిలో గల ప్రాంతాలైన మైసమ్మ, ఎన్‌ఎఫ్సీ కాలనీ, మల్లికార్జున నగర్, ఆదర్శ నగర్1,5, న్యూ కేర్ హాస్పిటల్, గాయత్రి నగర్, వికాస్ నగర్ ద్వారకా నగర్, యాదవ మిత్ర కాలనీ, శిరిడి సాయి బాబా కాలనీ, ప్రశాంత్ కాలనీ, ప్రశాంతినగర్ కమ్యూనిటీ హాల్, భారతీనగర్, గాయత్రీ ఎంక్లేవ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి 2:30 వరకు శ్రీనివాస్ ఎంక్లేవ్, ఓంనగర్, ధాత్రి ఎంక్లేవ్, ఆనంద నగర్, శ్రీనివాసన్ ఎంక్లేవ్, అశోక్ విహార్, సైబర్ శాంతి, పలాసియో విల్లాస్ ప్రాంతాలలో చెట్ల కొమ్మలను తొలగించడానికి సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మార్పులు కోరిన ప్రజలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (అల్వాల్ సర్కిల్) నవంబర్ 14 (ప్రభాత ఉదయం): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు మార్పును కోరి కాంగ్రెస్ పార్టీ కే పట్టం కట్టారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. శుక్రవారం అల్వాల్ లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలిచినందుకు సంబరాల్లో తేలియాడారు. సీనియర్ నాయకులు తోట లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు మార్పును కోరి కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని అన్నారు. ఎన్నిక లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని సీనియర్ నాయకులు దోస్తు ధీమా వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సురేందర్ రెడ్డి, భాస్కర్, ఉదయ్ కిరణ్, రాజసింహారెడ్డి నాగేశ్వరరావు, బలవంత రెడ్డి, కృష్ణ గౌడ్, శ్యాంసుందర్, సర్వేశ్ యాదవ్, సాయికుమార్, దేవేందర్, సాయిరాం గౌడ్, మహిళా నాయకురాలు వీనస్ మేరీ, బబీత, గాయత్రీ, శశికళ, నిర్మలల తో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులే టీచర్లు అయిన వేళ

**సాహెబ్ నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం**

వనస్థలిపురం, నవంబర్ 14(ప్రభాత ఉదయం) నవంబర్ 14 జాతీయ బాలల దినోత్సవంను పురస్కరించుకొని సాహెబ్ నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో పేటీఎం నిర్వహించడంతో పాటు, శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు అందరు టీచర్లై వివిధ సబ్జెక్టులను బోధించడంతోపాటు, మరికొందరు పి ఈ టి టీచర్లుగా మారి విద్యార్థులను ఆటలాడించడం జరిగింది. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలను పాఠశాల విద్యార్థులు టీచర్లైన విద్యార్థులు, పాఠశాల టీచర్లు , విద్యార్థుల తల్లిదండ్రులు చూసి ఆనందించడం జరిగింది. ఈ స్వయం పరిపాలన దినోత్సవం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవీ దినేష్ , ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు , సిబ్బందిలి పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో జాడు చలావ్ పేరుతో నేడు మైలార్ దేవుపల్లిలో పాదయాత్ర

బుద్వేల్, నవంబరు 14 (ప్రభాత ఉదయం) : ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో జాడు చలావో అనే నినాదంతో శనివారం మధ్యాహ్నం 12 గంటలకు మైలారేవుపల్లి లో పాదయాత్ర నిర్వహిం చనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు హెమా సుదర్శన్ జిల్లోజు ఓ ప్రకటనలో తెలిపారు. మైలార్ దేవుపల్లి డివిజన్ ఆమ్ ఆద్మీ పార్టీ కో ఆర్డినేటర్ డాక్టర్ బేగ్ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉడంగడ్డ రైల్వే గేటు నుంచి నైస్ హోటల్ వరకు పాదయాత్ర జరుగుతుందన్నారు. ప్రజా సమస్యలపై ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు.



హేమ సుదర్శన్ జిల్లోజు



మైలార్ దేవుపల్లిలో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

## కాంగ్రెస్ సంబరాలు

బుద్వేల్, నవంబరు 14 (ప్రభాత ఉదయం): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాదించడంతో రాజేంద్రనగర్ సర్కిల్ రాజేంద్రనగర్, మైలార్దేవుపల్లి ప్రాంతాలలో ఆ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. బాణసంచా కాల్చి, మితాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజ్, ఎం ఎ నయీమ్, వి.లలిత్, అంజన్, పంబాల జనార్ధన్, నర్సింగ్ రావు, ఎం. శ్రీకాంత్, ఎం. యాదయ్య మాదవ్, పి.ఉమా మహేశ్వరీ, పెండ్యాల శ్రీధర్, మాధవి, మాగని మహేశ్, పత్యార నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.

**మైలార్దేవుపల్లి చౌరస్తాలో**

మైలార్దేవుపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్ ధనంజయ ఆద్వర్యంలో మైలార్ దేవుపల్లి లో సంబరాలు చేసుకున్నారు. జూబ్లీ హిల్స్ గెలుపు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనకు అద్దం పడుతుం దన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ వెంకటేశ్, బొల్ల వెంకటేశ్, లక్ష్మారెడ్డి, ఓంప్రకాశ్, మధుకర్, బి.ఘట్టయ్య, యేసు, అనిల్, షేక్ ఫహీమ్, బండారి యాదగిరి, అంబదాసు, మహేశ్, భరత్, శ్రీనివాస్, బాజ్జీ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్‌లో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



## ఈ నెల 17, 18 తేదీలలో ఇబ్రహీంపట్నంలో మద్యాహ్న భోజన కార్మిక సంఘం మహా సభలు

బుద్వేల్, నవంబరు 14 (ప్రభాత ఉదయం): మద్యాహ్న భోజన కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర మహాసభ ఈ నెల 17, 18వ తేదీలలో ఇబ్రహీంపట్నం లో నిర్వహించనున్నట్లు సీఐటీయు రం గారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్ తెలిపారు. సీఐటీయు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జె రుద్రకుమార్ అధ్యక్షతన శుక్రవారం కాటేదాన్ లోని సీఐటీయు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం చెల్లించాలన్నారు. పెరిగన ధరలకు అనుగుణంగా మెను చార్జీలు పెంచాలని, ఈఎస్ఐ, పీఎఫ్. రిటర్మెంట్ బెనిఫిట్, వంట షెడ్ల నిర్మాణం చేయాలన్నారు. ఈ డిమాండ్ లపై మహ సభ లో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సీఐటీయు రంగారెడ్డి జిల్లా కోశాధికారి జి.కవిత, ఉపాధ్యక్షులు డి.జగదీశ్, డి.కిషన్, పి. పెంటయ్య, ఎం. పీతయ్య, సహాయ కార్యదర్శులు స్వప్న, సీహెచ్ ఎద్దేశ్, అలేటి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాదించిన నవీన్ యాదవ్ ను కలసి అభినందిస్తున్న టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎ. సదాలక్ష్మీ తదితరులు

- బుద్వేల్, ప్రభాత ఉదయం



## పక్కగా నీటి వనరుల గణన..

**జిల్లా ప్రణాళిక అధికారిని సౌమ్య**

శంషాబాద్ :నవంబర్ 14 ( ప్రభాత ఉదయం ) రంగారెడ్డి జిల్లాలో నీటి వనరుల ఘణంకాలు చురుగ్గా సాగుతున్నాయని జిల్లా ప్రణాళిక అధికారి సౌమ్య తెలిపారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వం 5 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే 7 వ నీటి వనరుల ఘనంకాలను శంషాబాద్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో స్థానిక వ్యవసాయ అధికారి వాణి(ఏ ఓ) తో కలసి ఘణంకాలు చేపట్టారు. మెదటి సారిగా మొబైల్ అప్లికేషన్ ద్వారా ఎన్యుమరేటర్లు గ్రామంలో మోటారు బావులు, నీటి కుంటలు, చెరువులు, చెక్ డ్యామ్ తదితర నేటి వనరుల లెక్కలు తీశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారులు చెంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాములు, సత్తయ్య, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608